ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 07.07.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి సకాలంలో జీతాలు అందించేందుకు వారి వివరాలను డిజిటలైజ్ చేసి, 100 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

2. సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల- 2 బొగ్గు బ్లాక్‌ను వేలం పాట లేకుండానే సంస్థకు కేటాయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

3. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ , ఎంఐఎం పార్టీలు జోక్యం చేసుకుంటూన్నాయని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి బీజేపీ ఫిర్యాదు చేసింది.

4. ఎల్ నినో ప్రభావం వల్ల తెలంగాణలో తలెత్తే తాగునీటి కొరతను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

**CM:**

రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ ను బలోపేతం చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేస్తూ, వంద రోజుల్లోగా నివేదికను సమర్పించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో డిజిటల్

గవర్నెన్స్ ద్వారా పరిపాలనలో పారదర్శకత పెంచాలని అన్నారు. ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రతి నెల 1 నుంచి 5వ తేదీలోపు ఖచ్చితంగా జీతాలు అందేలా వారి వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్నా రు. రాష్ట్రంలోని వివిధ ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు తెలపడంతో , ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తూ సదరు ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. **ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు , సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా పూర్తిస్థాయి డిజిటలైజేషన్ కోసం అవసరమైన చట్టాలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.**

**DESK**

**KISHAN**

సింగరేణి సంస్థకు ఎలాంటి వేలం పాట లేకుండానే **తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్**ను కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆమోదంతో తీసుకున్న ఈ నిర్ణయం వల్ల సింగరేణి ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందని అలాగే సంస్థకు సుమారు 64 వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరడమే కాకుండా, వేలం ప్రీమియం రూపంలో కట్టాల్సిన 2 వేల 550 కోట్ల రూపాయలు ఆదా అవుతాయన్నారు. 182 మిలియన్ టన్నుల నాణ్యమైన గ్రేడ్-8 బొగ్గు నిల్వలు ఉన్న ఈ బ్లాక్ ద్వారా రాబోయే 40 నుండి 50 ఏళ్ల పాటు బొగ్గు ఉత్పత్తి చేయవచ్చన్నారు . దీని ద్వారా 1,200 మందికి ఉపాధి లభించడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో 16 వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు.

బైట్ ... కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి

**DESK**

**PONNAM**

తెలంగాణ ఉద్యమకారులు , అమరవీరుల కుటుంబాల సంక్షేమ విధానాల రూపకల్పనపై హైదరాబాద్‌లోని అమరవీరుల స్మారక చిహ్నం వద్ద జరిగిన ఉన్నత స్థాయి రాష్ట్ర కమిటీ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు , వైద్య సేవలు , గృహ వసతి , పెన్షన్లకు సంబంధించి కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థి ఉద్యమకారుల నుండి కీలక సూచనలను సేకరించారు. ఈ ఫీడ్‌బ్యాక్‌ను నివేదిక రూపంలో పొందుపరిచి , ముఖ్యమంత్రి ఆమోదం కోసం సమర్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

**DESK**

**HOSTELS**

పాఠశాలలు, వసతి గృహాలలో పరిశుభ్రతను పాటించాలని , ప్రభుత్వం నిర్దేశించిన మెనూను కచ్చితంగా అమలు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లోని విజయవంతమైన నమూనాలను అధ్యయనం చేయడం ద్వారా బీసీ స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని , అలాగే నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సహాయ పథకాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. దీంతో పాటు ఈనెల 16 నుండి సాంప్రదాయ వృత్తుల మేళాను నిర్వహించనున్నట్లు ప్రకటించిన మంత్రి , వసతి గృహాలలో నాణ్యమైన వసతులను నిర్ధారించడానికి నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

**DESK**

**MAHESH**

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా కన్నెపల్లి పంప్‌హౌస్ నుండి నీటి విడుదలను కేంద్ర ప్రభుత్వ పరిధిలోని NDSA సంస్థ నిషేధించిందని అన్నా రు. ఈ విషయంలో తారక రామారావు టెక్నికల్ ఎక్స్ పర్ట్ కాదన్నారు. ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ అన్నట్టుగా బీజేపీ ,

బీఆర్ఎస్‌లు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ లు చేస్తున్న ఈ రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ముందు ఖచ్చితంగా ఎండగడుతుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

**DESK**

**అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తీర్మానం చేసి సీబీఐ విచారణకు కేంద్ర ప్రభుత్వానికి పంపించిన నేపథ్యంలో , వెంటనే విచారణకు ఆదేశాలు జారీ చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలంలో బంజారాల సీత్ల పండుగలో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ...

బైట్ ... అడ్లూరి లక్ష్మణ్

పిటిసి, జగిత్యాల

**ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ప్రజలందరూ పాల్గొనాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు , 20 మండలాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంద ని, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ఇప్పటికే పూర్తయిందని, ఈ ఫారాలను అప్‌లోడ్ జరుగుతుందని తెలిపారు.

బైట్ ... ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

పిటిసి, నాగర్ కర్నూల్

**DISHA:**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను సరిగ్గా వినియోగించాలని ఆదిలాబాద్ ఎంపి నగేష్ అన్నారు. ఆసిఫాబాద్, కలెక్టరేట్లో కేంద్ర ప్రభుత్వం నిధులకు సంబంధించి జిల్లా కలెక్టర్ హరిత అధ్యక్షతన నిర్వహించిన దిశ మానిటరింగ్ సమావేశానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... ఆసిఫాబాద్ ఆకాంక్షిత జిల్లాగా ఉందని,

అందువల్ల కేంద్రం నిధులను సరిగా వినియోగించుకోవాలని, శాఖల వారీగా లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి 3 నెలలకు ఒకసారి దిశ సమావేశం నిర్వహించాలని తెలిపారు.

PTC, ASF

**RAMACHANDER RAO**

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని బీజేపీ ఆరోపించింది. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు బూత్ స్థాయి అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని, గత ప్రభుత్వాలు సైతం ఎంఐఎంకు మద్దతు ఇస్తూ వచ్చాయని ఆ పార్టీ ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల నమోదు ఫారాలను ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయకుండా, నేరుగా ఎంఐఎం పార్టీ నిర్వహిస్తున్న శిబిరాలకు తరలిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. అంతేకాకుండా ఆ పార్టీ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి సంబంధించిన యాప్‌ను అనధికారికంగా ఉపయోగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, వరంగల్, కరీంనగర్ వంటి నగర ప్రాంతాలలో లోపాలు ఉన్నాయని బీజేపీ గుర్తు చేసింది. ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల పేర్లు వేర్వేరు పోలింగ్ బూత్‌లలో నమోదు కావడం వల్ల ఓటర్లను గుర్తించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేసింది.

PTC/ HYD (Midday)

**SEETHAKKA**

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వచ్చే అవకాశం ఉన్న నీటి కొరతను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. తెలంగాణ తాగునీటి సరఫరా బోర్డు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలకు నీరందించే 29 జలాశయాల నిల్వ స్థాయిలను పర్యవేక్షించాలని, నీటిపారుదల శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సింగూరు ప్రాజెక్టులో నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని, ప్రభావిత జిల్లాల్లో

నీటి ఎద్దడి రాకుండా చూసేందుకు భూగర్భ జలాల ఆధారిత ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలన్నారు.

**DESK**

**KAVITHA**

కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీకి తెలంగాణ రక్షణ సేన అనే పేరును ఖరారు చేయాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే , ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు , దీనిపై నేరుగా జోక్యం చేసుకోకుండా.. మొదట కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 23వ తేదీన జారీ చేసిన నోటీసుకు సమాధానం ఇవ్వాల్సిందిగా కవితను ఆదేశించింది.

**DESK**

**LETTER:**

రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు తగ్గించాలనే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ప్రొఫెసర్ హరగోపాల్ , ప్రొఫెసర్ కోదండరామ్‌లతో కూడిన ప్రముఖ విద్యావేత్తలు , న్యాయమూర్తులు, సామాజిక విశ్లేషకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. 23 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం విద్యా హక్కు చట్టాన్ని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు.

**DESK**



**PM-INDONESIA:** During delegation-level talks in Jakarta, Prime Minister Narendra Modi and Indonesian President Prabowo Subianto signed several pivotal Memorandums of Understanding expanding bilateral cooperation across defence, critical minerals, agriculture, steel, and emerging technologies. The two nations also agreed to boost manufacturing, food security, and digital collaboration, while establishing a branch campus of IIM Bangalore in Jakarta. President Prabowo hailed India as a trusted strategic partner following these extensive trade, maritime, and educational agreements. To mark the strengthening of this Comprehensive Strategic Partnership, President Prabowo also conferred Indonesia's highest civilian honour, the Bintang Adipurna, upon Prime Minister Modi during a ceremonial welcome at the Istana Merdeka. NSD 10